89. A steady current flows in a long wire. It is bent into a circular loop of one turn and the magnetic field at the centre of the coil is B. If the same wire is bent into a circular loop of n turns, the magnetic field at the centre of the coil is

ఒక పొడవైన తీగలో నిలకడైన విద్యుత్ ప్రవహిస్తోంది. ఆ తీగ ఏక చుట్ట వృతాకార లూప్‌గా వంచబడినది. దాని కేంద్రము వద్ద అయస్కాంత క్షేత్రం విలువ B. అదే తీగను n చుట్టులు గల వృత్తాకారపు లూప్‌గా మలచిన, దాని కేంద్రము వద్ద ఏర్పడే అయస్కాంత క్షేత్రం

(1) B/n (2) nB (3) $nB^2$ (4) $n^2B$

90. An electrically charged particle enters into a uniform magnetic induction field in a direction perpendicular to the field with a velocity V. Then, it travels

(1) in a straight line without acceleration

(2) with force in the direction of the field

(3) in a circular path with a radius directly proportional to $V^2$

(4) in a circular path with a radius directly proportional to its velocity

విద్యుదావేశితము చేయబడిన ఒక కణము ఒక ఏకరీతి అయస్కాంత ప్రేరణ క్షేత్రంలోకి క్షేత్ర దిశకు లంబదిశలో V వేగంతో ప్రవేశించి, ప్రయాణిస్తుంటే అది

(1) త్వరణం లేకుండా సరళ రేఖలో ప్రయాణిస్తుంది

(2) క్షేత్ర దిశలో బలంతో ప్రయాణిస్తుంది

(3) వ్యాసార్థం $V^2$ కి అనులోమానుపాతంలో వుండే వృత్తాకార మార్గంలో ప్రయాణిస్తుంది

(4) వ్యాసార్థం వేగానికి అనులోమానుపాతంలో వుండే వృత్తాకార మార్గంలో ప్రయాణిస్తుంది

Rough Work

www.previouspapers.in



91. At a certain place, the angle of dip is $60^\circ$ and the horizontal component of earth's magnetic field ($B_H$) is $0.8 \times 10^{-4}$ T. The earth's overall magnetic field is

ఒకానొక స్థలంలో, డిప్ కోణం $60^\circ$ మరియు భూ అయస్కాంత క్షితిజ సమాంతర బలాంశము ($B_H$) $0.8 \times 10^{-4}$ T అయిన భూ అయస్కాంత మొత్తం క్షేత్రము

(1) $1.5 \times 10^{-4}$ T
(2) $1.6 \times 10^{-3}$ T
(3) $1.5 \times 10^{-3}$ T
(4) $1.6 \times 10^{-4}$ T

---

92. A coil of wire of radius r has 600 turns and a self inductance of 108 mH. The self inductance of a coil with same radius and 500 turns is

r వ్యాసార్థము, 600 చుట్టులు కలిగిన, ఒక తీగ చుట్ట యొక్క స్వయం ప్రేరకత 108 mH. అదే వ్యాసార్థంకల మరొక తీగ చుట్టలో 500 చుట్టులు యున్న దాని స్వయం ప్రేరకత

(1) 80 mH
(2) 75 mH
(3) 108 mH
(4) 90 mH

---

93. A capacitor 50 μF is connected to a power source V = 220 sin 50 t (V in volt, t in second). The value of rms current (in Amperes)

V = 220 sin 50 t (V వోల్టులలో, t సెకనులలో) పవర్ జనకానికి 50 μF కల కెపాసిటర్ సంధానము చేయబడినది. అయిన వర్గ మధ్య వర్గ మూలం (rms) విద్యుత్ ప్రవాహం విలువ (ఆంపియర్లలో)

(1) $\frac{\sqrt{2}}{0.55}$ A
(2) 0.55 A
(3) $\sqrt{2}$
(4) $\frac{(0.55)}{\sqrt{2}}$ A

---

**Rough Work**

www.previouspapers.in



94. The electric field for an electromagnetic wave in free space is $\vec{E} = \vec{i}\, 30 \cos(kz - 5 \times 10^8 t)$ where magnitude of E is in V/m. The magnitude of wave vector, k is (velocity of em wave in free space = $3 \times 10^8$ m/s)

స్వేచ్ఛారోదసిలో ఒక విద్యుదయస్కాంత తరంగంకు విద్యుత్ క్షేత్రం $\vec{E} = \vec{i}\, 30 \cos(kz - 5 \times 10^8 t)$, E పరిమాణం వోల్టు/మీటరులలో వుంటే, తరంగ సదిశ యొక్క k విలువ (స్వేచ్ఛారోదసిలో విద్యుదయస్కాంత తరంగ వేగం = $3 \times 10^8$ m/s)

(1) 0.46 rad $m^{-1}$
(2) 3 rad $m^{-1}$
(3) 1.66 rad $m^{-1}$
(4) 0.83 rad $m^{-1}$

95. The energy of a photon is equal to the kinetic energy of a proton. If $\lambda_1$ is the de Broglie wavelength of a proton, $\lambda_2$ the wavelength associated with the photon, and if the energy of the photon is E, then $(\lambda_1/\lambda_2)$ is proportional to

ఫోటాన్ యొక్క శక్తి ఒక ప్రోటాన్ యొక్క గతిజశక్తికి సమానము. ప్రోటాన్ యొక్క డిబ్రోగ్లీ తరంగదైర్ఘ్యం $\lambda_1$, ఫోటాన్ యొక్క తరంగదైర్ఘ్యం $\lambda_2$ మరియు, ఫోటాను యొక్క శక్తి E అయితే $(\lambda_1/\lambda_2)$ అనుపాతంలో ఉండేది

(1) $E^4$
(2) $E^{1/2}$
(3) $E^2$
(4) E

Rough Work

www.previouspapers.in

D

96. The radius of the first orbit of hydrogen is $r_H$, and the energy in the ground state is −13.6 eV. Considering a $\mu^-$-particle with a mass 207 $m_e$ revolving round a proton as in Hydrogen atom, the energy and radius of proton and $\mu^-$ combination respectively in the first orbit are (assume nucleus to be stationary)

హైడ్రోజన్ యొక్క మొదటి కక్ష్యావ్యాసార్థం $r_H$, మరియు భూస్థాయిలో శక్తి −13.6 eV. హైడ్రోజన్ పరమాణువులోలాగ ఒక ప్రోటాన్ చుట్టూ 207 $m_e$ ద్రవ్యరాశి వున్న ఒక $\mu^-$ కణం పరిభ్రమిస్తున్నట్లు అనుకొంటే, మొదటి కక్ష్యలో ప్రోటాన్-$\mu^-$ సంయోగపు శక్తి, వ్యాసార్థం వరుసగా (కేంద్రకము స్థిరముగా ఉన్నదనుకొనండి)

(1) $-13.6 \times 207$ eV, $\frac{r_H}{207}$

(2) $-207 \times 13.6$ eV, 207 $r_H$

(3) $\frac{-13.6}{207}$ eV, $\frac{r_H}{207}$

(4) $\frac{-13.6}{207}$ eV, 207 $r_H$

---

97. If the radius of a nucleus with mass number 125 is 1.5 Fermi, then radius of a nucleus with mass number 64 is

125 ద్రవ్యరాశి సంఖ్య గల కేంద్రకం వ్యాసార్థం 1.5 ఫెర్మి అయితే, 64 ద్రవ్యరాశి సంఖ్యగల కేంద్రక వ్యాసార్థం

(1) 0.48 Fermi (2) 0.96 Fermi (3) 1.92 Fermi (4) 1.2 Fermi

---

98. A crystal of intrinsic silicon at room temperature has a carrier concentration of $1.6 \times 10^{16}/m^3$. If the donor concentration level is $4.8 \times 10^{20}/m^3$, then the concentration of holes in the semiconductor is

గది ఉష్ణోగ్రత వద్ద ఒక స్వభావజ సిలికాన్ స్ఫటికము $1.6 \times 10^{16}/m^3$ వాహకగాఢత కలిగివుంది. దాత యొక్క గాఢతస్థాయి $4.8 \times 10^{20}/m^3$ అయితే, అర్థవాహకంలో రంధ్రాల యొక్క గాఢత

(1) $53 \times 10^{12}/m^3$ (2) $4 \times 10^{11}/m^3$ (3) $4 \times 10^{12}/m^3$ (4) $5.3 \times 10^{11}/m^3$

---

**Rough Work**

www.previouspapers.in



99. The output characteristics of an n-p-n transistor represent, [$I_C$ = Collector current, $V_{CE}$ = potential difference between collector and emitter, $I_B$ = Base current, $V_{BB}$ = voltage given to base; $V_{BE}$ = the potential difference between base and emitter]

(1) Change in $I_C$ as $I_B$ and $V_{BB}$ are changed

(2) Changes in $I_C$ with changes in $V_{CE}$ ($I_B$ = constant)

(3) Changes in $I_B$ with changes in $V_{CE}$

(4) Change in $I_C$ as $V_{BE}$ is changed

ఒక n-p-n ట్రాన్సిస్టర్ యొక్క నిర్గమ లక్షణాలు సూచించేది [$I_C$ = సేకరణి ప్రవాహం, $V_{CE}$ = సేకరణి-ఉద్గారకం మధ్య పొటన్షియల్ భేదం. $I_B$ = ఆధార విద్యుత్ ప్రవాహం, $V_{BB}$ = ఆధారంకి ఇచ్చే వోల్టేజ; $V_{BE}$ = ఆధారంకి ఉద్గారకం మధ్య పొటెన్షియల్ భేదం]

(1) $I_B$ మరియు $V_{BB}$ లలో మార్పులు చేస్తున్నపుడు $I_C$ లో మార్పులు

(2) $V_{CE}$ మార్పు చేస్తున్నపుడు $I_C$ లో మార్పులు ($I_B$ = స్థిరం)

(3) $V_{CE}$ మార్పు చేస్తున్నపుడు $I_B$ లో మార్పులు

(4) $V_{BE}$ మార్పు చేస్తున్నపుడు $I_C$ లో మార్పులు

---

100. A T.V transmitting Antenna is 128 m tall. If the receiving Antenna is at the ground level, the maximum distance between them for satisfactory communication in L.O.S. mode is, (Radius of the earth = $6.4 \times 10^6$ m)

ఒక T.V సంకేతాలను ప్రసారం చేసే ప్రసార ఆంటీనా ఎత్తు 128 m. గ్రాహక ఆంటీనా భూస్థాయిలో ఉంటే, దృష్టి రేఖా పద్ధతిలో రెండింటి మధ్య సంతృప్తికరమైన ప్రసారం కోసం, ఆ రెండింటి మధ్య ఉండవలసిన గరిష్ఠ దూరము (భూమి వ్యాసార్థం = $6.4 \times 10^6$ m)

(1) $64 \times \sqrt{10}$ km (2) $\frac{128}{\sqrt{10}}$ km (3) $128 \times \sqrt{10}$ km (4) $\frac{64}{\sqrt{10}}$ km

---

**Rough Work**

www.previouspapers.in

D


101. A wheel which is initially at rest is subjected to a constant angular acceleration about its axis. It rotates through an angle of 15° in time t secs. The increase in angle through which it rotates in the next 2t secs is

నిశ్చల స్థితిలో నున్న ఒక చక్రము దాని అక్షము పరంగా స్థిరమైన కోణీయ త్వరణమునకు ప్రభావితము చేయబడినది. అది t సెకనులలో 15° కోణం ద్వారా భ్రమణము చేసినది. తరువాతి 2t సెకనులలో అది భ్రమణము చేసినప్పుడు పెరిగిన కోణము

(1) 90° (2) 120° (3) 30° (4) 45°

102. A thin wire of length $l$ having linear density ρ is bent into a circular loop with C as its centre, as shown in figure. The moment of inertia of the loop about the line AB is

పటములో చూపినట్లు, పొడవు $l$ మరియు రేఖీయ సాంద్రత ρ గల ఒక సన్నటి తీగను C కేంద్రముగా గల వృత్తముగా వంచబడినది. AB రేఖ వెంబడి దాని జడత్వ భ్రమకము




(1) $\frac{5\rho\ell^3}{16\pi^2}$ (2) $\frac{\rho\ell^3}{16\pi^2}$

(3) $\frac{\rho\ell^3}{8\pi^2}$ (4) $\frac{3\rho\ell^3}{8\pi^2}$

Rough Work

www.previouspapers.in



103. The ratio between kinetic and potential energies of a body executing simple harmonic motion, when it is at a distance of $\frac{1}{N}$ of its amplitude from the mean position is

సమతాస్థితి స్థానం నుండి కంపన పరిమితిలో $\frac{1}{N}$ వంతు దూరంలో ఉన్నప్పుడు, సరళ హరాత్మక చలనం చేసే ఒక వస్తువు యొక్క గతిజ, స్థితిజ శక్తుల నిష్పత్తి

(1) $N^2 + 1$

(2) $\frac{1}{N^2}$

(3) $N^2$

(4) $N^2 - 1$

---

104. A satellite is revolving very close to a planet of density ρ. The period of revolution of satellite is

ρ సాంద్రత గల ఒక గ్రహము చుట్టూ చాలా దగ్గరలో ఒక ఉపగ్రహము భ్రమణం చేస్తోంది. అయినచో ఆ ఉపగ్రహము యొక్క ఆవర్తన కాలము

(1) $\sqrt{\frac{3\pi\rho}{G}}$

(2) $\sqrt{\frac{3\pi}{2\rho G}}$

(3) $\sqrt{\frac{3\pi}{\rho G}}$

(4) $\sqrt{\frac{3\pi G}{\rho}}$

---

Rough Work

www.previouspapers.in

D

105. Two wires of the same material and length but diameters in the ratio 1 : 2 are stretched by the same force. The elastic potential energy per unit volume for the two wires when stretched by the same force will be in the ratio

ఒకే పదార్థముతో చేయబడి మరియు ఒకే పొడవు కలిగి, కాని వాటి వ్యాసములు 1 : 2 నిష్పత్తిలో గల రెండు తీగలు ఒకే బలంతో సాగదీయబడినవి. ఒకే బలముతో సాగతీసినప్పుడు ఆ రెండు తీగలలో ప్రమాణ ఘన పరిమాణానికి గల స్థితి స్థాపక స్థితిజశక్తుల నిష్పత్తి

(1) 16 : 1 (2) 1 : 1 (3) 2 : 1 (4) 4 : 1

---

106. When a big drop of water is formed from n small drops of water, the energy loss is 3E, where E is the energy of the bigger drop. If R is the radius of the bigger drop and r is the radius of the smaller drop, then number of smaller drops (n) is

n చిన్న నీటి బిందువులు కలిసి ఒక పెద్ద బిందువు ఏర్పడినప్పుడు శక్తి నష్టము 3E. ఇక్కడ E పెద్ద నీటి బిందువు శక్తి. పెద్ద నీటి బిందువు యొక్క వ్యాసార్థము R, చిన్న నీటి బిందువు వ్యాసార్థము r అయితే, అప్పుడు చిన్న నీటి బిందువుల సంఖ్య (n)

(1) $\frac{4R}{r^2}$ (2) $\frac{4R}{r}$ (3) $\frac{2R^2}{r}$ (4) $\frac{4R^2}{r^2}$

---

107. A steam at 100°C is passed into 1 kg of water contained in a calorimeter of water equivalent 0.2 kg at 9°C, till the temperature of the calorimeter and water in it is increased to 90°C. The mass of steam condensed in kg is nearly (sp. heat of water = 1 cal/g-°C, Latent heat of vaporisation = 540 cal/g)

100°C ఉష్ణోగ్రత గల నీటి ఆవిరిని 0.2 కి.గ్రా జల తుల్యాంకము, 9°C ఉష్ణోగ్రత గల కెలోరి మీటర్‌లో ఉన్న 1 కి.గ్రా ద్రవ్యరాశి గల నీటిలోనికి, కెలోరిమీటర్ దానిలోని నీటి ఉష్ణోగ్రత 90°Cకు పెరిగే వరకు పంపబడినది. ద్రవీభవనం చెందిన నీటి ఆవిరి యొక్క ద్రవ్యరాశి కి.గ్రాలలో దాదాపుగా (నీటి విశిష్టోష్ణము = 1 కెలోరి/గ్రా-°C, నీటి భాష్పీభవన గుప్తోష్ణము = 540 కెలోరి/గ్రా)

(1) 0.81 (2) 0.18 (3) 0.27 (4) 0.54

---

**Rough Work**

www.previouspapers.in



108. A very small hole in an electric furnace is used for heating metals. The hole nearly acts as a black body. The area of the hole is 200 $mm^2$. To keep a metal at 727°C, heat energy flowing through this hole per sec, in joules is ($\sigma = 5.67 \times 10^{-8}$ $Wm^{-2}k^{-4}$)

ఒక విద్యుత్ కొలిమిలో ఒక చిన్న రంధ్రాన్ని లోహాలను వేడి చేయటానికి వాడుతారు. ఆ రంధ్రము దాదాపుగా కృష్ణ వస్తువుగా పనిచేస్తుంది. ఆ రంధ్రపు వైశాల్యము 200 $mm^2$. ఒక లోహాన్ని 727°C ఉష్ణోగ్రత వద్ద ఉంచటానికి ఆ రంధ్రము గుండా ఒక సెకనులో ప్రవహించే ఉష్ణశక్తి జౌల్స్‌లో ($\sigma = 5.67 \times 10^{-8}$ $Wm^{-2}k^{-4}$)

(1) 22.68 (2) 2.268 (3) 1.134 (4) 11.34

---

109. Five moles of Hydrogen initially at STP is compressed adiabatically so that its temperature becomes 673 K. The increase in internal energy of the gas, in Kilo Joules is

(R = 8.3 J/mole-K; $\gamma = 1.4$ for diatomic gas)

తొలుత STP వద్ద ఉన్న ఐదు మోల్స్ హైడ్రోజన్‌ను స్థిరోష్ణక ప్రక్రియ ద్వారా దాని ఉష్ణోగ్రత 673 K అయ్యేటట్లు సంపీడనం చేయబడినది. ఆ వాయువు అంతర్గత శక్తిలో పెరుగుదల, కిలో జౌల్స్‌లో, (R = 8.3 J/mole-K; $\gamma = 1.4$ ద్విపరమాణు వాయువుకు)

(1) 80.5 (2) 21.55 (3) 41.50 (4) 65.55

---

110. The volume of one mole of the gas is changed from V to 2 V at constant pressure P. If $\gamma$ is the ratio of specific heats of the gas, change in internal energy of the gas is

ఒక మోల్ వాయువు యొక్క ఘన పరిమాణం, P స్థిర పీడనం వద్ద, V నుంచి 2Vకి మార్చబడినది. వాయువు యొక్క విశిష్టోష్ణముల నిష్పత్తి $\gamma$ అయితే, ఆ వాయువు అంతర్గత శక్తిలో మార్పు

(1) $\frac{r \cdot PV}{\gamma - 1}$ (2) $\frac{R}{\gamma - 1}$ (3) PV (4) $\frac{PV}{\gamma - 1}$

---

**Rough Work**

www.previouspapers.in

D

111. A bus moving on a level road with a velocity V can be stopped at a distance of x, by the application of a retarding force F. The load on the bus is increased by 25% by boarding the passengers. Now, if the bus is moving with the same speed and if the same retarding force is applied, the distance travelled by the bus before it stops is,

సమతలంగా ఉండే ఒక రోడ్డు పైన V వేగముతో చలిస్తున్న బస్సును మందిత బలము F ను ప్రయోగించి x దూరంలో ఆపవచ్చును. ప్రయాణీకులను ఎక్కించుటవలన బస్సుపై భారము 25% పెరిగినది. ఇప్పుడు బస్సు అదే వేగముతో కదులుతూ మరియు అదే మందిత బలాన్ని ప్రయోగిస్తే, ఆ బస్సు ఆగుటకు ముందు ప్రయాణించే దూరము

(1) 1.25x
(2) x
(3) 5x
(4) 2.5x

---

112. A cannon shell fired breaks into two equal parts at its highest point. One part retraces the path to the cannon with kinetic energy $E_1$ and kinetic energy of the second part is $E_2$. Relation between $E_1$ and $E_2$ is

పేల్చబడిన ఒక ఫిరంగు గుండు దాని గరిష్ఠ ఎత్తు బిందువు వద్ద రెండు సమాన భాగములుగా విడిపోయినది. $E_1$ గతిజశక్తితో ఒక భాగము వెనుతిరిగి అదే మార్గంలో ఫిరంగిని చేరినది. రెండవ భాగము గతిజశక్తి $E_2$. $E_1$ మరియు $E_2$ల మధ్య సంబంధము

(1) $E_2 = 15E_1$
(2) $E_2 = E_1$
(3) $E_2 = 4E_1$
(4) $E_2 = 9E_1$

---

**Rough Work**

www.previouspapers.in



113. The force required to move a body up a rough inclined plane is double the force required to prevent the body from sliding down the plane. The coefficient of friction when the angle of inclination of the plane is $60^o$ is

ఒక గరుకు వాలు తలము యొక్క కోణము 60°. దానిపై ఒక వస్తువును క్రిందకు జారకుండా ఉండడానికి కావలసిన బలము కంటే, పైకి జరుపుటకు కావలసిన బలము రెట్టింపు అయితే ఆ వాలు తలముపై ఘర్షణ గుణకము

(1) $\frac{1}{3}$

(2) $\frac{1}{\sqrt{2}}$

(3) $\frac{1}{\sqrt{3}}$

(4) $\frac{1}{2}$

---

114. A mass M kg is suspended by a weightless string. The horizontal force required to hold the mass at $60^o$ with the vertical is

ఒక భార రహిత తీగకు M kg ద్రవ్యరాశి గల ఒక వస్తువును వేలాడదీశారు. అప్పుడు నిట్టనిలువుతో 60° కోణంలో ఆ ద్రవ్యరాశిని నిలపడానికి కావలసిన క్షితిజ సమాంతర బలం

(1) $Mg$

(2) $Mg\sqrt{3}$

(3) $Mg(\sqrt{3}+1)$

(4) $\frac{Mg}{\sqrt{3}}$

---

**Rough Work**

www.previouspapers.in



115. A body is projected at an angle θ so that its range is maximum. If T is the time of flight then the value of maximum range is (acceleration due to gravity = g)

ఒక వస్తువును θ కోణంతో గరిష్ఠ వ్యాప్తి చెందునట్లు ప్రక్షిప్తము చేయబడింది. అది గాలిలో ఉండే మొత్తం కాలము T అయితే దాని గరిష్ఠ వ్యాప్తి విలువ (గురుత్వ త్వరణము = g)

(1) $\frac{g^2T}{2}$ (2) $\frac{gT}{2}$

(3) $\frac{gT^2}{2}$ (4) $\frac{g^2T^2}{2}$

---

116. The path of a projectile is given by the equation $y = ax - bx^2$, where a and b are constants and x and y are respectively horizontal and vertical distances of projectile from the point of projection. The maximum height attained by the projectile and the angle of projection are respectively

x మరియు y లు ప్రక్షేపక స్థానం నుండి వరుసగా ప్రక్షేపకము యొక్క క్షితిజ సమాంతర దిశలో దూరము, నిట్టనిలువు దిశలో దూరము అయితే ఒక ప్రక్షేపకం యొక్క పథం $y = ax - bx^2$ అనే సమీకరణము ద్వారా ఇవ్వబడినది. ఇందులో a, b లు స్థిరాంకములు. ప్రక్షేపకము చేరిన గరిష్ఠ ఎత్తు మరియు ప్రక్షేపక కోణములు వరుసగా

(1) $\frac{2a^2}{b}, \tan^{-1}(a)$ (2) $\frac{b^2}{2a}, \tan^{-1}(b)$


(3) $\frac{a^2}{b}, \tan^{-1}(2b)$ (4) $\frac{a^2}{4b}, \tan^{-1}(a)$

---


Rough Work

117. Velocity (v) versus displacement (x) plot of a body moving along a straight line is as shown in the graph. The corresponding plot of acceleration (a) as a function of displacement (x) is


రుజు మార్గంలో చలిస్తున్న ఒక వస్తువు యొక్క వేగం (v) స్థాన భ్రంశాల (x) మధ్య గీచిన వక్రం, పటంలో చూపిన విధముగా ఉంది. ఆ వస్తువు త్వరణం (a) దాని స్థానభ్రంశాల (x) ప్రమేయంగా గీచిన వక్రంను సూచించే పటం





(1)





(2)




(3)




(4)




**Rough Work**

www.previouspapers.in



118. A person walks along a straight road from his house to a market 2.5 kms away with a speed of 5 km/hr and instantly turns back and reaches his house with a speed of 7.5 kms/hr. The average speed of the person during the time interval 0 to 50 minutes is (in m/sec)

ఒక వ్యక్తి తిన్నని రోడ్డు వెంట తన ఇంటికి నుంచి 2.5 కి.మీ దూరాన ఉన్న మార్కెట్‌కు 5 కి.మీ/గం వేగంతో నడిచి వెంటనే వెనుతిరిగి ఇంటికి 7.5 కి.మీ/గం వేగంతో చేరాడు. 0 నుంచి 50 నిముషాల కాలవ్యవధిలో అతడి సగటు వేగం (మీ/సెలలో)

(1) $4\frac{2}{3}$ (2) $\frac{5}{3}$

(3) $\frac{5}{6}$ (4) $\frac{1}{3}$

---

119. If C the velocity of light, h Planck's constant and G Gravitational constant are taken as fundamental quantities, then the dimensional formula of mass is

కాంతి వేగము C, ప్లాంక్ స్థిరాంకము h, మరియు గురుత్వాకర్షణ స్థిరాంకము G లను ప్రాథమిక రాశులుగా తీసుకొంటే, అప్పుడు ద్రవ్యరాశికి మితి ఫార్ములా

(1) $h^{-1/2}G^{-1/2}C^{0}$ (2) $h^{1/2}C^{1/2}G^{-1/2}$

(3) $h^{-1/2}C^{1/2}G^{-1/2}$ (4) $h^{-1/2}C^{-1/2}G^{-1/2}$

---

**Rough Work**

www.previouspapers.in



120. Match the following (Take the relative strength of the strongest fundamental forces in nature as one)

| A<br>**Fundamental forces in nature** | B<br>**Relative strength** |
|---|---|
| (a) Strong nuclear force | (e) $10^{-2}$ |
| (b) Weak nuclear force | (f) 1 |
| (c) Electromagnetic force | (g) $10^{10}$ |
| (d) Gravitational force | (h) $10^{-13}$ |
| | (i) $10^{-39}$ |

క్రింది వాటిని జతపరచండి (ప్రకృతిలోని ప్రాథమిక బలాలలో అత్యంత అధికమైన బలము యొక్క సాపేక్ష సత్వము ఒకటిగా తీసుకోండి)

| A<br>ప్రకృతిలోని ప్రాథమిక బలాలు | B<br>సాపేక్ష సత్వము |
|---|---|
| (a) ప్రబల కేంద్రక బలము | (e) $10^{-2}$ |
| (b) దుర్బల కేంద్రక బలము | (f) 1 |
| (c) విద్యుదయస్కాంత బలము | (g) $10^{10}$ |
| (d) గురుత్వాకర్షణ బలము | (h) $10^{-13}$ |
| | (i) $10^{-39}$ |

The correct match is :

ఇది సరియైన జోడింపు :

(1) (a)-(f), (b)-(i), (c)-(e), (d)-(h)

(2) (a)-(f), (b)-(h), (c)-(e), (d)-(h)

(3) (a)-(f), (b)-(h), (c)-(e), (d)-(i)

(4) (a)-(f), (b)-(e), (c)-(h), (d)-(i)

**Rough Work**

www.previouspapers.in

D

# CHEMISTRY

121. What is Z in the following reaction sequence ?

క్రింది చర్యా క్రమంలో Z ఏది?

$$C_6H_5NH_2 \xrightarrow[\text{(ii) } H_3PO_2 + H_2O]{\text{(i) } NaNO_2 + HCl/273\text{ K}} Z$$

(iii) CO, HCl; anhydrous $AlCl_3/CuCl$

అనార్ద్ర

(1) $C_6H_5CO_2H$ (2) $C_6H_5OH$ (3) $C_6H_5CHO$ (4) $C_6H_6$

---

122. $H_3CMgBr + CO_2 \xrightarrow{\text{Dry ether}} Y \xrightarrow{H_3O^{\oplus}} Z$

Identify Z from the following :

(1) Ethyl acetate
(2) Acetic acid
(3) Propanoic acid
(4) Methyl acetate

$H_3CMgBr + CO_2 \xrightarrow{\text{పొడి ఈథర్}} Y \xrightarrow{H_3O^{\oplus}} Z$

క్రిందివాటి నుండి Z ను గుర్తింపుము :

(1) ఇథైల్ ఎసిటేట్
(2) ఎసిటిక్ ఆమ్లం
(3) ప్రొపనోయిక్ ఆమ్లం
(4) మిథైల్ ఎసిటేట్

---

**Rough Work**

www.previouspapers.in







123. X $\xrightarrow{Y}$ Benzoquinone

బెంజోక్వినోన్

Identify X and Y in the above reaction :

పై చర్యలో X మరియు Y లను గుర్తింపుము :

| | X | Y |
|---|---|---|
| (1) |  | Zn |
| (2) |  | $Na_2Cr_2O_7/H_2SO_4$ |
| (3) |  | $Na_2Cr_2O_7/H_2SO_4$ |
| (4) |  | Zn |

**Rough Work**

www.previouspapers.in



124. $C_6H_5—O—CH_2CH_3 \xrightarrow[\Delta]{HI} Y + Z$

Identify Y and Z in the above reaction :

పై చర్యలో Y మరియు Zలను గుర్తింపుము :

| | Y | Z |
|---|---|---|
| (1) | $C_6H_5OH$ | $H_3CCH_3$ |
| (2) | $C_2H_5I$ | $C_6H_5CHO$ |
| (3) | $C_6H_5I$ | $H_3CCH_2OH$ |
| (4) | $C_6H_5OH$ | $H_3CCH_2I$ |

125. Which one of the following is more readily hydrolysed by $S_N1$ mechanism ?

క్రింది వాటిలో ఏది $S_N1$ చర్యా విధానం ద్వారా అతి సులభంగా జల విశ్లేషణ చెందుతుంది?

(1) $(C_6H_5)_2C(CH_3)Br$

(2) $C_6H_5CH_2Br$

(3) $C_6H_5CH(CH_3)Br$

(4) $(C_6H_5)_2CHBr$

**Rough Work**

126. What are the substances which mimic the natural chemical messengers ?

(1) Antibiotics (2) Antagonists

(3) Agonists (4) Receptors

సహజ రసాయన సమాచార వాహకాలను అనుకరణం చేసే పదార్థాలు ఏవి?

(1) యాంటిబయాటిక్‌లు (2) అంతర్ విరుద్ధకాలు

(3) అంతర్ సహాయకాలు (4) గ్రాహకాలు

---

127. Lactose is a disaccharide of _______.

(1) α-D-Glucose and α-D-Fructose (2) β-D-Glucose and β-D-Galactose

(3) α-D-Glucose and β-D-Ribose (4) α-D-Glucose and β-D-Galactose

లాక్టోజ్ _______ యొక్క డైశాకరైడ్.

(1) α-D-గ్లూకోజ్ మరియు α-D-ఫ్రక్టోజ్ (2) β-D-గ్లూకోజ్ మరియు β-D-గాలక్టోజ్

(3) α-D-గ్లూకోజ్ మరియు β-D-రైబోజ్ (4) α-D-గ్లూకోజ్ మరియు β-D-గాలక్టోజ్

---

128. Identify the copolymer from the following :

క్రిందివాటి నుండి కోపాలిమర్‌ను గుర్తింపుము :

(1) $\left[-CH_2-CH=CH-CH_2-\underset{\underset{C_6H_5}{|}}{CH}-CH_2-\right]_n$ (2) $\left[-CF_2-CF_2-\right]_n$

(3) $\left[-CH_2-\underset{\underset{Cl}{|}}{C}=CH-CH_2-\right]_n$ (4) $\left[-CH_2-\underset{\underset{Cl}{|}}{CH}-\right]_n$

---

**Rough Work**

www.previouspapers.in

D

**129.** Match the following :

| **List-I** | **List-II** |
|---|---|
| (A) $sp^3$ | (I) $[Co(NH_3)_6]^{3+}$ |
| (B) $dsp^2$ | (II) $[Ni(Co)_4]$ |
| (C) $sp^3d^2$ | (III) $[Pt(NH_3)_2Cl_2]$ |
| (D) $d^2sp^3$ | (IV) $[CoF_6]^{3-}$ |
| | (V) $[Fe(Co)_5]$ |

క్రింది వాటిని జతపరుచుము :

| **జాబితా I** | **జాబితా II** |
|---|---|
| (A) $sp^3$ | (I) $[Co(NH_3)_6]^{3+}$ |
| (B) $dsp^2$ | (II) $[Ni(Co)_4]$ |
| (C) $sp^3d^2$ | (III) $[Pt(NH_3)_2Cl_2]$ |
| (D) $d^2sp^3$ | (IV) $[CoF_6]^{3-}$ |
| | (V) $[Fe(Co)_5]$ |

The correct answer is :

ఇది సరియైన సమాధానం :

| | (A) | (B) | (C) | (D) |
|---|---|---|---|---|
| (1) | (III) | (II) | (IV) | (I) |
| (2) | (V) | (II) | (IV) | (III) |
| (3) | (II) | (III) | (IV) | (I) |
| (4) | (II) | (III) | (I) | (V) |

**Rough Work**

www.previouspapers.in



130. Which one of the following ions has same number of unpaired electrons as those present in $V^{3+}$ ion ?

క్రింది వాటిలో ఏ అయాన్‌లోని ఒంటరి ఎలక్ట్రాన్‌ల సంఖ్య, $V^{3+}$ అయాన్‌లోని ఒంటరి ఎలక్ట్రాన్‌ల సంఖ్యకు సమానం?

(1) $Fe^{3+}$ (2) $Ni^{2+}$

(3) $Mn^{2+}$ (4) $Cr^{3+}$

---

131. The structure of $XeOF_4$ is

(1) Trigonal bipyramidal

(2) Square planar

(3) Square pyramidal

(4) Pyramidal

$XeOF_4$ నిర్మాణము

(1) త్రికోణ బైపిరమిడల్

(2) సమతల చతురస్రం

(3) చతురస్ర పిరమిడల్

(4) పిరమిడల్

---

**Rough Work**

www.previouspapers.in



132. The charring of sugar takes place when treated with concentrated $H_2SO_4$. What is the type of reaction involved in it ?

(1) Dehydration reaction

(2) Hydrolysis reaction

(3) Addition reaction

(4) Disproportionation reaction

చక్కెరను గాఢ $H_2SO_4$ తో చర్య జరిపినపుడు మాడిపోవును. ఇందులో ఇమిడి ఉన్న చర్య ఏది ?

(1) నిర్జలీకరణ చర్య

(2) జల విశ్లేషణ చర్య

(3) సంకలన చర్య

(4) అననుపాత చర్య

---

133. What is the role of limestone during the extraction of iron from haematite ore ?

(1) leaching agent

(2) oxidizing agent

(3) reducing agent

(4) flux

హేమటైట్ ధాతువు నుండి ఇనుము నిష్కర్షణంలో సున్నపురాయి పాత్ర ఏమిటి?

(1) నిక్షాళన కారకం

(2) ఆక్సీకరిణి

(3) క్షయకరిణి

(4) ద్రవకారి

---

Rough Work

www.previouspapers.in



134. In an atom the order of increasing energy of electrons with quantum numbers (i) $n = 4, l = 1$ (ii) $n = 4, l = 0$ (iii) $n = 3, l = 2$ and (iv) $n = 3, l = 1$ is

ఒక పరమాణువులో (i) $n = 4, l = 1$ (ii) $n = 4, l = 0$ (iii) $n = 3, l = 2$ మరియు (iv) $n = 3, l = 1$ క్వాంటం సంఖ్యలు గల ఎలక్ట్రాన్ల శక్తి పెరిగే వరుసక్రమం

(1) (iii) < (i) < (iv) < (ii)
(2) (ii) < (iv) < (i) < (iii)
(3) (i) < (iii) < (ii) < (iv)
(4) (iv) < (ii) < (iii) < (i)

---

135. The number of angular and radial nodes of 4d orbital respectively are

4d ఆర్బిటాల్, కోణీయ మరియు రేడియల్ నోడ్‌ల సంఖ్యలు వరుసగా

(1) 3, 1
(2) 1, 2
(3) 3, 0
(4) 2, 1

---

136. The oxidation state and covalency of Al in $[AlCl(H_2O)_5]^{2+}$ are respectively

$[AlCl(H_2O)_5]^{2+}$లో Al యొక్క ఆక్సీకరణస్థితి మరియు సమయోజనీయతలు వరుసగా

(1) +6, 6
(2) +3, 6
(3) +2, 6
(4) +3, 3

---

137. The increasing order of the atomic radius of Si, S, Na, Mg, Al is

Si, S, Na, Mg, Al ల పరమాణు వ్యాసార్థం పెరిగే క్రమం ఏది?

(1) S < Si < Al < Mg < Na
(2) Na < Al < Mg < S < Si
(3) Na < Mg < Si < Al < S
(4) Na < Mg < Al < Si < S

---

**Rough Work**

www.previouspapers.in



138. The number of electrons in the valence shell of the central atom of a molecule is 8. The molecule is

ఒక అణువులోని కేంద్రక పరమాణువు వేలన్సీ కర్పరంలో 8 ఎలక్ట్రానులున్నాయి. ఆ అణువు

(1) $BCl_3$ (2) $BeH_2$ (3) $SCl_2$ (4) $SF_6$

---

139. Which one of the following has longest covalent bond distance ?

క్రింది వాటిలో దేనికి అతి దీర్ఘమైన సమయోజనీయ బంధ దైర్ఘ్యం ఉంటుంది?

(1) C—C (2) C—H (3) C—N (4) C—O

---

140. The ratio of rates of diffusion of gases X and Y is 1 : 5 and that of Y and Z is 1 : 6. The ratio of rates of diffusion of Z and X is

X మరియు Y వాయువుల వ్యాపన రేట్ల నిష్పత్తి 1 : 5, Y మరియు Z వాయువుల వ్యాపన రేట్ల నిష్పత్తి 1 : 6. అయితే Z మరియు X వాయువుల వ్యాపన రేట్ల నిష్పత్తి

(1) 1 : 30 (2) 1 : 6 (3) 30 : 1 (4) 6 : 1

---

141. The molecular interactions responsible for hydrogen bonding in HF

(1) ion-induced dipole (2) dipole-dipole

(3) dipole-induced dipole (4) ion-dipole

HFలోని హైడ్రోజన్ బంధాలు ఏర్పడుటకు కారణమగు అణు ఆకర్షణ బలాలు

(1) అయాన్ - ప్రేరిత ద్విధ్రువం (2) ద్విధ్రువం - ద్విధ్రువం

(3) ద్విధ్రువం - ప్రేరిత ద్విధ్రువం (4) అయాన్ - ద్విధ్రువం

---

**Rough Work**

www.previouspapers.in



142. $KMnO_4$ reacts with KI in basic medium to form $I_2$ and $MnO_2$. When 250 mL of 0.1 M KI solution is mixed with 250 mL of 0.02 M $KMnO_4$ in basic medium, what is the number of moles of $I_2$ formed ?

$KMnO_4$, KIతో క్షారయానకంలో చర్య జరిపి $I_2$, $MnO_2$లను ఏర్పరుస్తుంది. క్షారయానకంలో 250 mL ల 0.1 M KI ద్రావణాన్ని 250 mL ల 0.02 M $KMnO_4$ ద్రావణానికి కలిపినపుడు చర్యలో ఏర్పడిన $I_2$ మోల్‌ల సంఖ్య ఎంత?

(1) 0.015
(2) 0.0075
(3) 0.005
(4) 0.01

---

143. The oxide of a metal contains 40% of oxygen. The valency of metal is 2. What is the atomic weight of the metal ?

ఒక లోహ ఆక్సైడ్‌లో 40% ఆక్సిజన్ కలదు. లోహ వెలెన్సీ 2. అయితే లోహ పరమాణు భారమెంత?

(1) 24
(2) 12
(3) 40
(4) 36

---

144. The temperature in K at which $\Delta G = 0$, for a given reaction with $\Delta H = -20.5$ kJ $mol^{-1}$ and $\Delta S = -50.0$ $JK^{-1}$ $mol^{-1}$ is

ఒక చర్యకు $\Delta H = -20.5$ kJ $mol^{-1}$ మరియు $\Delta S = -50.0$ $JK^{-1}$ $mol^{-1}$ అయితే $\Delta G = 0$ అగు ఉష్ణోగ్రత Kలో

(1) −410
(2) 410
(3) 2.44
(4) −2.44

---

**Rough Work**

www.previouspapers.in

D

145. In a reaction $A + B \rightleftharpoons C + D$, 40% of B has reacted at equilibrium, when 1 mol of A was heated with 1 mol of B in a 10 litre closed vessel. The value of $K_c$ is

ఒక చర్య $A + B \rightleftharpoons C + D$ లో, 10 లీటర్ల మూసిన పాత్రలో 1 mol A ను, 1 mol B తో వేడి చేయుగా సమతా స్థితి వద్ద 40% B చర్యనొందినది. $K_c$ విలువ

(1) 0.44　　(2) 0.18

(3) 0.22　　(4) 0.36

---

146. If the ionic product of $Ni(OH)_2$ is $1.9 \times 10^{-15}$, the molar solubility of $Ni(OH)_2$ in 1.0 M NaOH is

$Ni(OH)_2$ అయానిక్ లబ్ధం $1.9 \times 10^{-15}$ అయిన 1.0 M NaOH ద్రావణంలో $Ni(OH)_2$ మోలార్ ద్రావణీయత

(1) $1.9 \times 10^{-18}$ M　　(2) $1.9 \times 10^{-13}$ M

(3) $1.9 \times 10^{-15}$ M　　(4) $1.9 \times 10^{-14}$ M

---

147. Temporary hardness of water is removed in Clark's process by adding

(1) Caustic Soda　　(2) Calgon

(3) Borax　　(4) Lime

క్లార్క్ పద్ధతిలో నీటి తాత్కాలిక కాఠిన్యతను తొలగించడానికి కలుపునది

(1) కాస్టిక్ సోడా　　(2) కాల్గన్

(3) బోరాక్స్　　(4) సున్నం

---

**Rough Work**

www.previouspapers.in




148. $KO_2$ exhibits paramagnetic behaviour. This is due to the paramagnetic nature of ______.


$KO_2$ పరా అయస్కాంత ధర్మాన్ని ప్రదర్శిస్తుంది. దీనికి కారణం, ---------- పరా అయస్కాంత స్వభావం.


(1) $KO^-$
(2) $K^+$
(3) $O_2$
(4) $O_2^-$


149. Which one of the following correctly represents the variation of electronegativity (EN) with atomic number (Z) of group 13 elements ?

గ్రూపు 13 మూలకాల పరమాణు సంఖ్య (Z)తో రుణవిద్యుదాత్మకత (EN) మార్పును తెలిపే సరియైనది ఏది?

(1)



(2)



(3)



(4)



Rough Work

www.previouspapers.in

D

**150.** Which one of the following elements reacts with steam ?

క్రింది మూలకాలలో నీటి ఆవిరితో చర్య నొందేది ఏది?

(1) C (2) Ge

(3) Si (4) Sn

---

**151.** What are X and Y in the following reaction ?

$$CF_2Cl_2 \xrightarrow{uv} X + Y$$

క్రింది చర్యలో X మరియు Yలు ఏవి?

$$CF_2Cl_2 \xrightarrow{uv} X + Y$$

(1) $\dot{C}F_2Cl, \dot{C}l$ (2) $C_2F_4, Cl_2$ (3) $\dot{C}FCl_2, \dot{F}$ (4) $:CCl_2, F_2$

---

**152.** What are the shapes of ethyne and methane ?

(1) square planar and linear

(2) tetrahedral and trigonal planar

(3) linear and tetrahedral

(4) trigonal planar and linear

ఈథైన్ మరియు మీథేన్ యొక్క ఆకృతులు ఏవి?

(1) చతురస్ర సమతలం మరియు రేఖీయం

(2) చతుర్ముఖీయం మరియు త్రికోణ సమతలం

(3) రేఖీయం మరియు చతుర్ముఖీయం

(4) త్రికోణ సమతలం మరియు రేఖీయం

---

**Rough Work**

www.previouspapers.in



**153.** What is Z in the following reaction ?

$$CH_3{-}CH_2{-}CO_2^{\ominus}Na^{\oplus} \xrightarrow[\Delta]{NaOH/CaO} Z$$

(1) propane (2) n-butane

(3) ethane (4) ethyne

క్రింది చర్యలో Z ఏది?

$$CH_3{-}CH_2{-}CO_2^{\ominus}Na^{\oplus} \xrightarrow[\Delta]{NaOH/CaO} Z$$

(1) ప్రొపేన్ (2) n-బ్యూటేన్

(3) ఈథేన్ (4) ఈథైన్

---

**154.** Which one of the following gives sooty flame on combustion ?

క్రింది వాటిలో ఏది దహన చర్యలో మసితో కూడిన జ్వాలను ఇస్తుంది?

(1) $C_2H_4$ (2) $CH_4$

(3) $C_2H_6$ (4) $C_6H_6$

---

**Rough Work**

www.previouspapers.in



**155.** Which one of the following elements on doping with germanium, make it a p-type semiconductor ?

క్రింది ఏ మూలకంతో డోపింగ్ చేస్తే, జర్మేనియం p-రకం అర్థవాహకమవుతుంది?

(1) Bi  (2) Sb

(3) As  (4) Ga

---

**156.** The molar mass of a solute X in g $mol^{-1}$, if its 1% solution is isotonic with a 5% solution of cane sugar (molar mass = 342 g $mol^{-1}$), is

5% చక్కెర (మోలార్ ద్రవ్యరాశి = 342 g $mol^{-1}$) ద్రావణముతో ఐసోటోనిక్ అయిన 1% ద్రావణములోని ద్రావితము X యొక్క మోలార్ ద్రవ్యరాశి g $mol^{-1}$లలో

(1) 68.4  (2) 34.2

(3) 136.2  (4) 171.2

---

**157.** Vapour pressure in mm Hg of 0.1 mole of urea in 180 g of water at 25°C is

(The vapour pressure of water at 25°C is 24 mm Hg)

0.1 మోల్ యూరియాను 180 g నీటిలో 25°C వద్ద కరిగించగా ఏర్పడిన ద్రావణ బాష్పపీడనం మిమి Hgలో

(25°C వద్ద నీటి బాష్ప పీడనం 24 mm Hg)

(1) 2.376  (2) 20.76

(3) 23.76  (4) 24.76

---

**Rough Work**

www.previouspapers.in

D

158. At 298 K the molar conductivities at infinite dilution ($\Lambda_m^o$) of $NH_4Cl$, KOH and KCl are 152.8, 272.6 and 149.8 S $cm^2$ $mol^{-1}$ respectively. The $\Lambda_m^o$ of $NH_4OH$ in S $cm^2$ $mol^{-1}$ and % dissociation of 0.01 M $NH_4OH$ with $\Lambda_m$ = 25.1 S $cm^2$ $mol^{-1}$ at the same temperature are

298 K వద్ద $NH_4Cl$, KOH మరియు KClల అనంత విలీన మోలార్ వాహకత ($\Lambda_m^o$)లు వరుసగా 152.8, 272.6 మరియు 149.8 S $cm^2$ $mol^{-1}$. $NH_4OH$ యొక్క $\Lambda_m^o$ S $cm^2$ $mol^{-1}$లలో మరియు $\Lambda_m$ = 25.1 S $cm^2$ $mol^{-1}$ గల 0.01 M $NH_4OH$ యొక్క % వియోగము అదే ఉష్ణోగ్రత వద్ద

(1) 275.6, 0.91 (2) 275.6, 9.1

(3) 269.6, 9.6 (4) 30, 84

---

159. In a first order reaction the concentration of the reactant decreases from 0.6 M to 0.3 M in 15 minutes. The time taken for the concentration to change from 0.1 M to 0.025 M in minutes is

ఒక ప్రథమ క్రమాంక చర్యలో క్రియా జనకగాఢత 0.6 M నుండి 0.3 M కు 15 నిముషములలో తగ్గును. దాని గాఢత 0.1 M నుండి 0.025 M తగ్గడానికి పట్టు కాలం నిముషములలో

(1) 1.2 (2) 12

(3) 30 (4) 3

---

**Rough Work**

www.previouspapers.in

D

160. Assertion (A) : van der Waals' forces are responsible for chemisorption.

Reason (R) : High temperature is favourable for chemisorption.

The correct answer is

(1) (A) is not correct but (R) is correct

(2) (A) and (R) are correct and (R) is the correct explanation of (A)

(3) (A) and (R) are correct but (R) is not the correct explanation of (A)

(4) (A) is correct but (R) is not correct

నిశ్చితము (A) : రసాయన అధిశోషణానికి వాండర్‌వాల్ బలాలు కారణం.

కారణం (R) : రసాయన అధిశోషణానికి అధిక ఉష్ణోగ్రత అనుకూలము.

ఇది సరియైన సమాధానం :

(1) (A) సరియైనది కాదు కాని (R) సరియైనది

(2) (A) మరియు (R) లు సరియైనవి, (A)కు (R) సరియైన వివరణ

(3) (A) మరియు (R) లు సరియైనవి, కాని (A)కు (R) సరియైన వివరణ కాదు

(4) (A) సరియైనది కాని (R) సరియైనది కాదు

---

**Rough Work**